


పాఠశాల విద్యలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం

TELTEL/2023/87607

# జర్నలిస్ట్ వార్త

తెలుగు దిన పత్రిక

అనుక్షణం ప్రజల పక్షం...

WANTED రిపోర్టర్లు కావలెను
జర్నలిస్ట్ వార్త
దిన పత్రికలో పని చేయుటకు తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలోని అన్ని జిల్లా,మండల,కేంద్రాలకు రిపోర్టర్లు కావలెను
జర్నలిస్ట్ వార్త JV NEWS
ఎడిటర్: బిర్రు కరుణాకర్
Cell:9701249103

సంపుటి - 1 సంచిక - 350 శుక్రవారం 31 జనవరి 2025 ఎడిటర్ : బిర్రు కరుణాకర్ పేజిలు -5 వెల - 5/-

Published From Warangal : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts

## నేటినుంచి పార్లమెంట్



# బడ్జెట్ సమావేశాలు...!!

### ఉభయసభలను ఉద్దేశించి రాష్ట్రపతి ముర్ము ప్రసంగం


### సమావేశాలపై ప్రభుత్వం అఖిలపక్ష భేటీ నిర్వహణ

### విపక్షాలకు వక్ఫ్ తదితర బిల్లుల జాబితా అందచేత

న్యూఢిల్లీ, జనవరి30(జర్నలిస్ట్ వార్త):
పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు శుక్రవారం నుంచి ప్రారంభం కానున్నాయి.తొలిరోజు ఉభయసభలను ఉద్దేశించి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రసంగిస్తారు. తరవాత సభలు వాయిదా పడతాయి. ఫిబ్రవరి1న నిర్మలా సీతారామన్ బడ్జెట్ ప్రవేశ పెడతారు. ఈ నేపథ్యంలోనే గురువారం అఖిలపక్ష సమావేశం నిర్వహించారు. కేంద్ర రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్ నేతృత్వంలో జరిగిన ఈ భేటీలో కేంద్రమంత్రులు, పలు పార్టీల ఎంపీలు హాజరయ్యారు. ఈసందర్భంగా పార్లమెంట్‌లో ప్రవేశపెట్టే బిల్లుల జాబితాను కేంద్రం అఖిలపక్షానికి అందించింది. ఇందులో వక్ఫ్ సవరణ బిల్లు కూడా ఉంది. బడ్జెట్ సమావేశాల్లోనే వక్ఫ్ సవరణ బిల్లును పార్లమెంట్‌కు తీసుకురానున్నట్లు కేంద్రం తెలిపింది.

మిగతా 2లో







# విద్యాసంస్థల్లో దివ్యాంగులకు 5 శాతం రిజర్వేషన్లు

హైదరాబాద్‌జనవరి30(జర్నలిస్ట్ వార్త):
రాష్ట్రంలోని ప్రభుత్వ, ఎయిడెడ్ ఉన్నత విద్యాసంస్థల్లో దివ్యాంగులకు 5 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. అదనంగా, ఆయా వర్గాల విద్యార్థుల ప్రవేశాలకు గరిష్ట వయోపరిమితిలో 5 సంవత్సరాల మినహాయింపు అందజేశారు. దివ్యాంగుల హక్కుల చట్ట నిబంధనల ప్రకారం, ఉన్నత విద్యాశాఖ కార్యదర్శి యోగితారాణా ఈ ఉత్తర్వులను విడుదల చేశారు.ఐజీతీజీ ఒణణజీసలిజీ : సైలెంట్ గా సెట్ చేస్తున్న కాజల్ అగర్వాల్.. లైనప్ మాములుగా లేదుదివ్యాంగులను మొత్తం ఐదు కేటగిరీలుగా విభజించి, ప్రతి వైకల్యానికి ప్రత్యేక రిజర్వేషన్ అమలు చేయనున్నారు:

## జాతిపితకు రాష్ట్రపతి, ప్రధాని నివాళి

### రాజ్‌ఘాట్ వద్ద పుష్పాంజలి ఘటించిన నేతలు



# ఫోన్‌ట్యాపింగ్ నిందితులకు బెయిల్

**భుజంగరావు, రాధాకిషన్‌లకుబెయిల్ మంజూరు చేసిన హైకోర్టు**
**పాస్‌పోర్టులు, పూచీకత్తులుసమర్పించాలని న్యాయస్థానంఆదేశం**

**హైదరాబాద్** జనవరి30(జర్నలిస్ట్ వార్త):
రాష్ట్రంలో సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసులో నిందితులుగా ఉన్న మాజీ అదనపు ఎస్‌పి భుజంగరావు, మాజీ డిసిపి రాధాకిషన్‌రావుకు హైకోర్టు షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేసింది. లక్ష రూపాయలతో కూడిన 2 షూరిటీలూ సమర్పించాలని న్యాయస్థానం షరతు విధించింది. అలాగే వ్యక్తిగతమైన పాస్ పోర్టులు సమర్పించాలని ఇద్దరికీ ధర్మాసనం ఆదేశించింది.

మిగతాది 2లో...



# మహాత్ముడికి గవర్నర్ జిష్ణుదేవ్, సిఎం రేవంత్ నివాళి

హైదరాబాద్,జనవరి30(జర్నలిస్ట్ వార్త):
జాతిపిత మహాత్మాగాంధీ వర్ధంతి సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా పలువురు ప్రముఖులు నివాళి అర్పించారు. గ్రామస్థాయి నుంచి రాజధాని వరకు బాపూకు నివాళి అర్పించారు. ఈ క్రమంలో హైదరాబాద్ బాపుఘాట్ లో గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు ,పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి,డీజీపీ జితేందర్, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి,పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్, ఉన్నతాధికారులు నివాళు లు అర్పించారు. బాపూఘాట్ చేరుకున్న వీరంతా బాపూ విగ్రహం వద్ద పూలు అర్పించి నివాళి అర్పించారు. సర్వమత ప్రార్థనలు సాగాయి. దేశం కోసం ప్రాణాలు అర్పించిన పలువురు ప్రముఖుల త్యాగాలను ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు.



# ప్రజల తరపున ప్రశ్నిస్తే బయటకి గెంటెస్తారా..?

## :కెటిఆర్



జనవరి30(జర్నలిస్ట్ వార్త):
జిహెచ్‌ఎంసి బిఆర్‌ఎస్ కార్పొరేటర్ల అక్రమ అరెస్టును బిఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ తీవ్రంగా ఖండించారు. జిహెచ్‌ఎంసి పాలకమండలి సమావేశంలో హైదరాబాద్ నగరాన్ని పట్టించుకోని కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరిని ఎండగట్టినందుకు కార్పొరేటర్‌లను అరెస్టు చేయడం దుర్మార్గం అని ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత హైదరాబాద్ నగరానికి నిధులు ఇవ్వడం లేదని కోటి మంది నగర ప్రజల తరపున ప్రశ్నిస్తే బయటకి గెంటెస్తారా..? అని ప్రశ్నించారు. గత సంవత్సరం పెట్టిన బడ్జెట్ నిధులను కనీసం కూడా ఖర్చు చేయకుండా.. మరోసారి అవే కాగితాల పైన అంకెలు మార్చి గొప్పలు చెప్పుకునే కాంగ్రెస్ మోసాన్ని అడ్డుకున్నందుకుతమ ప్రజా ప్రతినిధుల గొంతు నొక్కుతారా%ా%? అని అడిగారు. **మిగతాది 2లో...**

## జీహెచ్‌ఎంసీ కౌన్సిల్ మీటింగ్

# సమావేశం రసాభాస

మేయర్ పోడియంపైకి ప్లకార్డులను విసిరేసిన కార్పొరేటర్లు

మేయర్‌ను అడ్డుకున్న బీఆర్ఎస్, బీజేపీ కార్పొరేటర్లు

తోసేసుకున్న బీఆర్ఎస్, కాంగ్రెస్ కార్పొరేటర్లు




## కుంభమేళాలో మరోమారు అగ్నిప్రమాదం

సెక్టార్-22 వద్ద మంటలు చెలరేగి టెంట్లు దగ్ధం




## ఉస్మానియా ఆసుపత్రికి నేడు సిఎం శంకుస్థాపన



# ఫోన్‌ట్యాపింగ్ నిందితులకు బెయిల్

(మొదటి పేజీ తరువాయి)

ఈ కేసులో పోలీసుల దర్యాప్తునకు సహకరించాలని, ఎక్కడా కూడా సాక్షులను ప్రభావితం చేయవద్దని భుజంగరావు, రాధాకిషన్ రావుకు హైకోర్టు పేర్కొంది. ఫోన్ ట్యాపింగ్ కేసులో భుజంగరావు ఇచ్చిన స్టేట్‌మెంట్‌ను ఆధారంగా చేసుకుని చాలా కీలకమైన అంశాలు బయటపడ్డ విషయం తెలిసిందే. ఎన్నికల సమయంలో రాజకీయ నేతల ఫోన్లు ట్యాపింగ్ చేయడంలో టాస్క్‌ఫోర్స్ డిసిపి రాధాకిషన్ రావు పాత్ర ఉందని దర్యాప్తు అధికారులు నిర్ధారించారు. నాంపల్లి కోర్టు వీరి బెయిల్ పిటిషన్‌ను రెండు సార్లు తిరస్కరించింది.దీంతో హైకోర్టును ఇద్దరు ఆశ్రయించారు. ఈ కేసులో పదినెలలకు పైగా జైలులో ఉన్నామని, అనారోగ్య పరిస్థితుల దృష్ట్యా బెయిల్ మంజూరు చేయాలని ఇరువురు హైకోర్టును కోరారు. వారి ఆరోగ్య పరిస్థితిని పరిగణలోకి తీసుకున్న న్యాయస్థానం ఇద్దరికీ బెయిల్ మంజూరు చేసింది. అలాగే ఈకేసులో ఇంకా విచారణ సాగుతోందని, ఎక్కడా కూడా సాక్షులను ప్రభావితం చేయవద్దని, దర్యాప్తు అధికారులను కూడా ప్రభావితం చేసేలా ప్రయత్నిస్తే చర్యలు తప్పవని హైకోర్టు స్పష్టం చేసింది. విదేశాలకు పారిపోయేందుకు అవకాశం ఉందని పబ్లిక్ ప్రాసిక్యూటర్ వాదనలు వినిపించడంతో వారి వ్యక్తిగతమైన పాస్ట్‌పోర్టులను సమర్పించాలని ఆదేశించింది. పోలీసులు ఎప్పుడు పిలిచినా వ్యక్తిగతంగా విచారణకు హాజరుకావాలని ఆదేశాలు జారీచేసింది. శుక్రవారం ఉదయం బెయిల్‌పై విడుదలయ్యే అవకాశం ఉంది.

# జాతిపితకు రాష్ట్రపతి, ప్రధాని నివాళి

న్యూఢిలీజనవరి30(జర్నలిస్ట్ వార్త):జాతిపిత, స్వాతంత్య సమరయోధుడు మహాత్మాగాంధీ వర్ధంతి సందర్భంగా జాతి యావత్తూ నివాళి అర్పించింది. ఈ సందర్భంగా ఢిల్లీలోని రాజ్‌ఘాట్ వద్ద ప్రధాని నరేంద్ర మోడీ, రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖర్ నివాళులర్పించారు. వారు బాపూజీ సమాధి వద్ద పుష్పాంజలి ఘటించారు. పలువురు కేంద్ర మంత్రులు సైతం నేడు గాంధీజికి నివాళులర్పించారు. స్పీకర్ ఓం బిర్లా సైతం నివాళి అర్పించారు. దేశవ్యాప్తంగా జాతిపితకు నివాళి అర్పించి శ్రద్ధాంజలి ఘటించారు.

కాంగ్రెస్ అగ్రనేతలు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, మల్లి కార్జున ఖర్గేలు కూడా జాతిపితకు ఘనంగా నివాళి అర్పించారు. వీరంతా మహాత్ముడికి నివాళి అర్పించారు. పలు రాష్ట్రాల్లో ఆయా ముఖ్యమంత్రులు, మంత్రులు నివాళి అర్పించారు.

# బడ్జెట్ సమావేశాలు...!!

(మొదటి పేజీ తరువాయి)

దీంతోపాటు మొత్తం 16 బిల్లులను సభల్లో ప్రవేశపెట్టనున్నట్లు వెల్లడించింది. ఆ జాబితాను అఖిలపక్షం ముందు ఉంచింది. వక్ఫ్ చట్ట సవరణపై గతంలో కేంద్రం జేపీసీని ఏర్పాటుచేసిన సంగతి తెలిసిందే. వక్ఫ్ చట్టంలో మార్పుల పరిశీలన కోసం ఏర్పాటుచేసిన పార్లమెంటరీ సంయుక్త కమిటీ ఇటీవల సవరణ బిల్లును ఆమోదించిన సంగతి తెలిసిందే. విపక్ష ఎంపీలు సహా ఇతరులు మొత్తంగా 44 మార్పులు సూచించగా.. 14 సవరణలను కమిటీ ఆమోదించింది. దానికి సంబంధించిన తుది నివేదికను సిద్ధం చేసి.. తాజాగా లోక్‌సభ స్పీకర్‌కు అందించింది. వక్ఫ్ ఆస్తుల నిర్వహణలో పారదర్శకత, జవాబుదారీతనాన్ని తీసుకురావడమే ఈ బిల్లు ముఖ్య ఉద్దేశమని కేంద్రం చెబుతోంది. అయితే, ఈ సవరణలపై విపక్షాలు అసమ్మతి తెలిపాయి. ముస్లింలకు రాజ్యాంగపరంగా ఉన్న హక్కులపై దాడికే ఈ బిల్లును తెచ్చారని, వక్ఫ్‌బోర్డుల పనితీరులో జోక్యం చేసుకోవడమే ప్రభుత్వం అసలు ఉద్దేశమని విపక్ష సభ్యులు ఆరోపించాయి. కేంద్ర మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి బీజేపీ నుంచి జేపీ నడ్డా, కిరణ్ రిజిజు, అర్జున్ రామ్ మేఘ్వాల్ తదితరులు హాజరయ్యారు. కాంగ్రెస్ నుంచి ఎంపీ జైరామ్ రమేశ్, గౌరవ్ గగోయ్ సహా ప్రతిపక్ష ఇండియా కూటమిలోని పార్టీలకు చెందిన పలువురు ఎంపీలు హాజరయ్యారు. సభ సజావుగా సాగడంతో పాటు ముఖ్యమైన అంశాలపై భేటీలో చర్చించారు. పార్లమెంట్ సమావేశాలు రెండు విడుతల్లో జరుగనున్న విషయం తెలిసిందే. తొలి విడత సమావేశాలు 31 నుంచి మొదలై.. ఫిబ్రవరి 13 వరకు కొనసాగుతాయి. ఇక రెండో విడుత సమావేశాలు మార్చి 10న మొదలై.. ఏప్రిల్ 4 వరకు కొనసాగుతాయి. తొలిరోజు శుక్రవారం పార్లమెంట్ ఉభయసభలను ఉద్దేశించి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రసంగిస్తారు. రాష్ట్రపతి ప్రసంగం అయిన అరగంట తర్వాత.. రాజ్యసభ కార్యకలాపాలు మొదలవుతాయి.

# కుంభమేళాలో మరోమారు అగ్నిప్రమాదం

## సెక్టార్-22 వద్ద మంటలు చెలరేగి టెంట్లు దగ్ధం



లక్నో, జనవరి30(జర్నలిస్ట్ వార్త): ప్రయాగ్‌రాజ్‌లో తొక్కిసలాట జరిగిన మరుసటి రోజే భారీ అగ్నిప్రమాదం సంభవించింది. ప్రపంచంలోనే అతిపెద్ద ఆధ్యాత్మిక కార్యక్రమమైన మహాకుంభమేళాలో అగ్ని ప్రమాదం జరగడం ఇది రెండోసారి. జనవరి 19న తొలి అగ్నిప్రమాదం జరిగింది. తాజాగా, గురువారం సెక్టార్-22 ప్రాంతంలో మంటలు చెలరేగి ఇప్పటికే అనేక టెంట్లు దగ్ధమయ్యాయి. అగ్నిమాపక దళం సంఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపు చేసేందుకు ప్రయత్నిస్తోంది. సీనియర్ అధికారులు కూడా ఘటనా స్థలానికి చేరుకున్నారు. మంటలు చెలరేగిన స్థలంలో ఎవరూ లేకపోవడంతో ప్రాణ నష్టం జరిగినట్లు సమాచారం లేదు. అయితే, అగ్ని ప్రమాదానికి కారణాలేమిటో ఇంకా తెలియాల్సి ఉంది. కాగా, మౌని అమావాస్య సందర్భంగా బుధవారం తొక్కిసలాట జరిగింది. ఈ విషాధ ఘటనలో 30 మంది మరణించినట్లు ఉత్తర్‌ప్రదేశ్ ప్రభుత్వం ధృవీకరించింది. వాస్తవానికి 40 మందికి పైగా ప్రాణాలు కోల్పోయినట్లు అనధికారిక సమాచారం. జనవరి 19న జరిగిన కూడా అగ్ని ప్రమాదం జరిగి సుమారు18 టెంట్లు దగ్ధమయ్యాయి. మొత్తంగా మహాకుంభమేళా ప్రారంభైన నాటి నుంచి మూడు అవాంఛనీయ ఘటనలు జరిగాయి. వీటిలో తొక్కిసలాటే అత్యంత విషాదకర ఘటన.మహాకుంభమేళాలో మరోసారి అగ్నిప్రమాదం జరిగింది.

-------------------

# రిజర్వేషన్ల పెంపు తరువాతే స్థానిక ఎన్నికలు

**ఎఐసిసికి ఎంఎల్‌సి అభ్యర్థుల**

**జాబితా అధిష్ఠానానిదే తుదినిర్ణయం**

**హామీల అమలుపైప్రజలను మోసం చేయం**

**మీడియాతో పిసిసి చీఫ్ మహేశ్**



హైదరాబాద్:జనవరి30(జర్నలిస్ట్ వార్త):

రిజర్వేషన్ల పెంపు తర్వాత స్థానిక సంస్థలకు ఎన్నికలు నిర్వహిస్తామని టిపిసిసి చీఫ్ మహేశ్ కుమార్‌గౌడ్ అన్నారు. అధికార యం త్రాంగం వల్ల పథకాలు కొంత క్షేత్రస్థాయిలోకి వెళ్లడం లేదని ఆయన తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ఇచ్చిన హామీల అమలుకు కొంత ఆలస్యం కావచ్చు కానీ, ప్రజల్ని మాత్రం మోసం చేయమని, బిఆర్ఎస్ మాదిరిగా అబద్దాలు చెప్పి చేతులు ఎత్తేయడం లేదని ఆయన అన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి దృష్టిలో పెట్టుకొని పథకాల అమలు ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. గురువారం గాంధీభవన్‌లో మీడియాతో ఆయన చిట్ చాట్ నిర్వహించారు. ఈ సందర్భంగా పిసిసి అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ మాట్లాడుతూ గ్రాడ్యుయేట్,
టీచర్ ఎమ్మెల్సీ అభ్యర్థుల ఎంపిక ఎమ్మెల్యేల అభిప్రాయ ప్రకారం ఉంటుందన్నారు. అభ్యర్థుల జాబితా ఇప్పటికే ఏఐసిసికి పంపించామని అధిష్టానానిదే తుది నిర్ణయమని ఆయన అన్నారు. అభ్యర్థుల ఎంపికపై వచ్చే నెల 3వ తేదీన సమావేశం నిర్వహిస్తామని ఆయన తెలిపారు. కుల సర్వే జరిగితే తమకు నష్టం జరుగుతుందని బిఆర్ఎస్, బిజెపిలు కుట్రలు చేశాయని, కానీ, కులగణన సంపూర్ణంగా పూర్తయిందని ఆయన పేర్కొన్నారు. కులగణన రిపోర్టుపై ఫిబ్రవరి 5వ తేదీన కేబినెట్ సబ్ కమిటీ సమావేశం ఉంటుందని ఆయన చెప్పారు.

**మా సోషల్ మీడియా టీమ్ కొంత వీక్ ఉంది**

సిఎం రేవంత్ రెడ్డి తన నివాసం లేదా కమాండ్ కంట్రోల్ రూం నుంచే సమీక్షలు నిర్వహిస్తున్నారన్న బిఆర్ఎస్ విమర్శలను మహేశ్ కుమార్ గౌడ్ ఖండించారు. సమయాన్ని బట్టి సిఎం ఇంటి దగ్గర సమీక్ష చేస్తారని, అం దులో తప్పేముందని ఆయన ప్రశ్నించారు. సచివాల యం కూల్చి మళ్లీ కట్టాల్సిన అవసరం ఏమొచ్చిందో బిఆర్ఎస్ సమాధానం చెప్పాలన్నారు. తమ సోషల్ మీడి యా టీమ్ కొంత వీక్ ఉందని, దానిని పటిష్టం చేయాల్సిన అవసరం ఉందని ఆయన తెలిపారు. ప్రజలు ఎవ రూ ఫాంహౌజ్ పాలన కోరుకోరని, మానుప్యూలెట్ సర్వేలు జరుగుతున్నాయని ఆయన పేర్కొన్నారు.

**వచ్చే నెలలో రాష్ట్రానికి రాహుల్ గాంధీ**

ఫిబ్రవరి రెండో వారంలో సూర్యాపేట జిల్లాలో రాహుల్ గాంధీ సభ నిర్వహించబోతున్నామని మహేశ్ కుమార్ గౌడ్ వెల్లడించారు. పటాన్‌చెరు కాంగ్రెస్ వివాదంపై కమిటీ నివేదిక ఇంకా రాలేదన్నారు. ఎమ్మెల్యేలు, మంత్రులు, ఎమ్మెల్సీలు కాంగ్రెస్ జాతీయ నాయకులు సోనియా గాంధీ, ఖర్గే, రాహుల్ గాంధీ, సిఎం రేవంత్ రెడ్డి ఫోటోలు పెట్టుకుంటే బాగుటుందన్నారు. త్వరలో జరగబోయే జీహెచ్ఎంసీ ఎన్నికల్లో కాంగ్రెస్ జెండాను ఎగురవేస్తామని ధీమా వ్యక్తం చేశారు. జీహెచ్ఎంసీపై ఫోకస్ చేస్తున్నామని, మేయర్ పీఠం గెలుచుకుంటామ న్నారు. గురువారం జరిగిన జీహెచ్ఎంసీ మీటింగ్‌కు బిజెపి సభ్యులు బిక్షాటన చేస్తూ వచ్చారని ఆయన అన్నారు. కానీ, కేంద్రం నుంచి హైదరాబాద్‌కు నయా పైసా తీసుకురాని ఇద్దరు కేంద్ర మంత్రులు మన రాష్ట్రం లో ఉన్నారని ఆయన విమర్శించారు. కేంద్రం రాష్ట్రానికి నిధులు ఇవ్వడం లేదని ఆయన ఆరోపించారు. సంవత్సర కాలంగా ప్రభుత్వ ఫలాలు అందరికీ అందుతున్నాయన్నారు.

# ప్రజల తరపున ప్రశ్నిస్తే బయటకి గెంటెస్తారా..?

(మొదటి పేజీ తరువాయి)

పారిశుద్ధ్యం, తాగునీరు, విద్యుత్ సరఫరా వంటి కనీస ప్రజా సౌకర్యాలను కూడా సరిగ్గా నిర్వహించలేని జిహెచ్ఎంసి అసమర్ధ తీరును ప్రశ్నిస్తే కూడా ఈ ప్రభుత్వం జీర్ణించుకోవడం లేదని చెప్పారు. హైదరాబాద్ నగర ప్రజల సమగ్ర అభివృద్ధి కోసం గత ప్రభుత్వం ప్రారంభించిన అన్ని అభివృద్ధి కార్యక్రమాలను వెంటనే పూర్తి చేయాలని అన్నారు. అప్పటిదాకా ఈ రాష్ట్ర ప్రభుత్వాన్ని, పురపాలక శాఖకు బాధ్యత వహిస్తున్న ముఖ్యమంత్రిని నిలదీస్తూనే ఉంటామని స్పష్టం చేశారు. అరెస్టు చేసిన కార్పొరేటర్‌లను,బిఆర్ఎస్ పార్టీ నేతలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఇచ్చిన హామీలను అమలను చేయకుండా అరెస్టుల పేరుతో ప్రజాప్రతినిధులను అణగదొక్కాలని చూస్తే ప్రజాక్షేత్రంలో గుణపాఠం తప్పదని కెటిఆర్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

# జీహెచ్ఎంసీ కౌన్సిల్ మీటింగ్ సమావేశం రసాభాస

హైదరాబాద్,జనవరి30(జర్నలిస్ట్ వార్త): జీహెచ్ఎంసీ కౌన్సిల్ మీటింగ్ సమావేశం రసాభాసగా మారింది. మేయర్ గద్వాల విజయలక్ష్మి అధ్యక్షతన కౌన్సిల్ సమావేశం గురువారం ఉదయం ప్రారంభమైంది. అయితే సమావేశం మొదలైన వెంటనే గందరగోళ పరిస్థితి నెలకొంది. ముందుగా బడ్జెట్ ప్రవేశపెడుతామని మేయర్ చెప్పగా.. అందుకు బీఆర్ఎస్, బీజేపీ కార్పొరేటర్లు ససేమిరా అన్నారు. ముందు ప్రజా సమస్యలపై మాట్లాడాలని రెండు పార్టీల సభ్యులు పట్టుబట్టారు. ప్లకార్డులు పట్టుకుని మేయర్ పోడియం వద్దకు వచ్చిన బీఆర్ఎస్ కార్పొరేటర్లను కాంగ్రెస్ కార్పొరేటర్లు అడ్డుకున్నారు. కాంగ్రెస్ కార్పొరేటర్లు సీఎన్ రెడ్డి, బాబా ఫసియుద్దీన్.. బీఆర్ఎస్ సభ్యుల నుంచి ప్లకార్డులను లాక్కొని చించేశారు. ఈ క్రమంలో బీఆర్ఎస్, కాంగ్రెస్ కార్పొరేటర్ల మధ్య తీవ్ర వాగ్వాదం చోటు చేసుకుంది. ఇరు పార్టీల కార్పొరేటర్లు ఒకరినొకరు తోసేసుకున్నారు. సమావేశం మొదలైన ఐదు నిమిషాల్లోనే తీవ్ర గందరగోళం నెలకొనడంతో మార్షల్స్ కౌన్సిల్ మీటింగ్‌లోకి ప్రవేశించారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ కార్పొరేటర్లు ఒకరినొకరు తోసుకోవడంతో పాటు దుర్భాషలాడుకున్నారు. మేయర్ పోడియంపై బీఆర్ఎస్ సభ్యులు ప్లకార్డులు విసిరారు. వెంటనే మార్షల్స్ అక్కడకు చేరుకుని బీఆర్ఎస్ కార్పొరేటర్లను అరెస్ట్ చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలను రాష్ట్రంలో అమలుకావడం లేదని, గ్రేటర్ హైదరాబాద్‌లో నిధులు ఎక్కడిక్కడ దుర్వినియోగం అవుతున్నాయని బీఆర్ఎస్ కార్పొరేటర్లు ఆరోపిస్తున్నారు. సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు ముందుకు సాగట్లేదని బీఆర్ఎస్ కార్పొరేటర్లు ఫ్లకార్డులు పట్టుకుని కౌన్సిల్ మీటింగ్‌కు వచ్చారు. మేయర్ వద్దకు దూసుకెళ్తున్న క్రమంలో కాంగ్రెస్ కార్పేరేటర్లు సీఎన్ రెడ్డి, బాబా ఫసియుద్దీన్ వారిని అడ్డుకున్నారు. వెంటనే మార్షల్స్ అక్కడకు చేరుకుని బీఆర్ఎస్ కార్పొరేటర్లను అరెస్ట్ చేశారు. మరోవైపు బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలపై బీఆర్ఎస్ కార్పొరేటర్లు విరుచుకుపడుతున్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ రెండు పార్టీలు ఒకటే అని అందుకే సమావేశం ముందుకు జరగకుండా ఎక్కడికక్కడ అడ్డుకుంటున్నారని కమలం పార్టీ నేతలు ఆరోపిస్తున్నారు.

# విద్యార్థుల ఫోన్లకే ఇంటర్ హాల్ టికెట్లు




హైదరాబాద్ జనవరి30(జర్నలిస్ట్ వార్త):

విద్యార్థుల ఫోన్లకే ఈ ఏడాది ఇంటర్మీడియేట్ హాల్ టికెట్లు రానున్నాయి. గతంలో కేవలం కళాశాలలకు హాల్ టికెట్లు పంపించడంతో పాటు వెబ్‌సైట్‌లో పెట్టి డౌన్‌లోడ్ చేసుకునేందుకు అవకాశం కల్పించేవారు. కానీ ఈ సారి ఇంటర్ బోర్డు అధికారులు విద్యార్థులు ఇచ్చిన మొబైల్ ఫోన్ నెంబర్లకు లింకు పంపిస్తున్నారు. ఆ లింకుపై క్లిక్ చేసి మొదటి ఏడాది విద్యార్థులు ఎస్ఎస్‌సి హాల్‌టికెట్ నెంబర్, రెండో ఏడాది విద్యార్థులు మొదటి ఏడాది హాల్ టికెట్ నెంబర్ ఎంటర్ చేస్తే వారి హాల్‌టికెట్ వస్తుందని, ఆ హాల్‌టికెట్‌తో విద్యార్థులు పరీక్షలకు హాజరు కావచ్చని అధికారులు తెలిపారు. బుధవారం నుంచి ప్రథమ సంవత్సరంవిద్యార్థులకు ఇంటర్నల్ పరీక్షలు ఉన్నందున ఇప్పటికే వారికి లింకు పంపించామని పేర్కొన్నారు. ఇంటర్నల్ పరీక్షలకు హాల్ టికెట్ లేకున్నా విద్యార్థులను పరీక్షలకు అనుమతించినట్లు చెప్పారు. గురువారం జరిగిన పర్యావరణ పరీక్షకు 128 మంది విద్యార్థులను హాల్ టికెట్ లేకున్నా పరీక్ష రాయడానికి అనుమతించామని తెలిపారు. ద్వీతీయ సంవత్సరం విద్యార్థులకు ఫిబ్రవరి 3 నుంచి ప్రాక్టికల్ పరీక్షలు ఉన్నందున త్వరలో పంపిస్తామని తెలిపారు. రాష్ట్రంలో సుమారు 9.50 లక్షల మంది మార్చి 5వ తేదీ నుంచి ప్రారంభమయ్యే వార్షిక పరీక్షలకు హాజరుకానున్నారు.

# విమాన ప్రమాదంలో అందరూ మృతి చెందినట్లే

**ఇప్పటికే 28 మృతదేహాలు వెలికితీత**

**ప్రాణాలతో మిగిలే ఛాన్స్ లేదన్న అధికారులు**



వాషింగ్టన్,జనవరి30(జర్నలిస్ట్ వార్త):

వాషింగ్టన్ సమీపంలో ప్రయాణికుల విమానం, సైనిక హెలికాప్టర్ ఢీ కొన్న ఘటనలో విమానంలో ఉన్న మొత్తం 64 మంది ప్రాణాలు కోల్పోయి ఉండొచ్చని అక్కడి అగ్నిమాపక శాఖ చీఫ్ వెల్లడించారు. ఇప్పటి వరకు 28 మృతదేహాలను నదిలోంచి బయటకి తీసినట్లు తెలిపారు. గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి. అయితే, విమానంలో ఉన్న వారెవరూ ప్రాణాలతో బయటపడే అవకాశం లేదని ఆయన స్పష్టం చేశారు. గత 24 ఏళ్లలో అమెరికాలో ఇదే అతిపెద్ద ప్రమాదమన్నారు. విమానం తలకిందులుగా నది అడుగుభాగంలో కూరుకుపోయిందని, అక్కడికి దగ్గర్లోనే హెలికాప్టర్ శకలాలను కూడా గుర్తించామని సహాయక చర్యలు పర్యవేక్షిస్తున్న జాన్ డొన్నెలీ తెలిపారు. కాన్సాస్‌లోని విఛిటా నుంచి బయల్దేరిన పీఎస్ఏ ఎయిర్‌లైన్స్ ప్రయాణికుల విమానం వాషింగ్టన్ సమీపంలోని రోనాల్డ్ రీగన్ నేషనల్ ఎయిర్‌పోర్టు రన్‌వేపై దిగేందుకు సిద్ధమవుతుండగా.. రక్షణ శాఖకు చెందిన సికోర్‌స్కీ హెచ్-60 బ్లాక్‌హాక్ హెలికాప్టర్‌ను ఢీ కొట్టడంతో ఈ ప్రమాదం జరిగింది. అమెరికా కాలమానం ప్రకారం బుధవారం రాత్రి 8.30 గంటల ప్రాంతంలో ఈ ఘటన చోటుచేసుకుంది. అమెరికన్ ఎయిర్‌లైన్స్‌కు చెందిన ఈ విమానాన్ని.. స్థానికంగా పీఎస్ఏ ఎయిర్‌లైన్స్ నిర్వహిస్తోంది. ఘటన సమయంలో విమానంలో 60 మంది ప్రయాణికులు, నలుగురు సిబ్బంది ఉన్నారు. ఇక, హెలికాప్టర్‌లో ముగ్గురు సైనికులు ఉన్నారని, వీఐపీలు ఎవరూ లేరని రక్షణ శాఖ అధికారులు తెలిపారు. వీరి గురించి గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి.

# ఉస్మానియా ఆసుపత్రికి నేడు సిఎం శంకుస్థాపన



హైదరాబాద్జనవరి30(జర్నలిస్ట్ వార్త): రాష్ట్ర వైద్యారోగ్య చరిత్రలో మరో కొత్త శకం ప్రారంభం కానుంది. వందేళ్లుగా తెలంగాణతో పాటు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్, పొరుగున ఉన్న మహారాష్ట్ర, ఛత్తీస్‌ఘడ్, కర్ణాటక రాష్ట్రాల ప్రజలకు సేవలందించిన ఉస్మానియా నూతన ఆసుపత్రికి నూతన భవనం నిర్మించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం నిర్ణయించింది. ప్రస్తుతం ఉస్మానియా ఆసుపత్రి అఫ్జల్‌గంజ్‌లో ఉండగా.. నూతన ఆసుపత్రిని గోషామహల్ స్టేడియంలో నిర్మించనున్నారు. నూతన ఆసుపత్రి నిర్మాణానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శుక్రవారం భూమి పూజ చేయనున్నారు. 2 వేల పడకల సామర్థ్యంతో మొత్తం 32 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో నూతన ఆసుపత్రిని నిర్మించనున్నారు. 26 ఎకరాల విస్తీర్ణంలో నిర్మించనున్నఈ నూతన ఆసుపత్రిని కార్పొరేట్ ఆసుపత్రులను తలదన్నేలా నిర్మించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది.రాబోయే వందేళ్ల అవసరాలకు తగినట్లు నూతన ఆసుపత్రిని నిర్మించాలని ఇటీవల నిర్వహించిన సమీక్షలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ముఖ్యమంత్రి ఆదేశాలకు అనుగుణంగా.. అన్నిరకాల సూపర్ స్పెషాలిటీ వైద్య సేవ లు, ప్రతి విభాగనికి ప్రత్యేకంగా ఆపరేషన్ థియేటర్లు, ప్రతి థియేటర్‌కు అనుబంధంగా పోస్ట్ ఆపరేటివ్, ఐసియు వార్డులు, గ్రౌండ్ ఫ్లోర్‌లో ఒకే చోట అన్నిరకాల డయాగ్నసిస్ సేవలు,అత్యాధునిక టెక్నాలజీతో కూడిన మార్చురీ, స్టేట్ ఆఫ్ ఆర్ట్ ఫెసిలిటీస్ కూడిన ఆర్గాన్ ట్రాన్స్‌ప్లాంటేషన్ యూనిట్లకు రూపకల్పన చేశారు. అలాగే అండర్ గ్రౌండ్ రెండు ఫ్లోర్లలో పార్కింగ్, ఆసుపత్రి సమీపంలో ఫైర్ స్టేషన్, ఆసుపత్రి చుట్టూ విశాలమైన రహదారులు, ఆసుపత్రి ప్రాంగణంలో ఎక్కడికైనా ఫైర్ ఇంజిన్లు, అంబులెన్స్‌లు తిరిగే మార్గాలు, దివ్యాంగులు ఆసుపత్రిలోకి రాకపోకలు సాగించేందుకు వీలుగా ర్యాంప్‌లు, ఆసుపత్రిలోని రోగులకు సహాయకులుగా వచ్చే వారు సేద తీరేందుకు డార్మెటరీలు, క్యాంటీన్, మరుగుదొడ్లు నిర్మించనున్నారు.

# ఆదరణ లేని పేరువంచ పాఠశాల







- మహోన్నతులను తయారుచేసిన ఆలయం
- కనీస వసతులు లేక వెలవెలబోతున్న దేవాలయం
- పాఠశాలను చక్కదిద్దాలని కోరుతున్న స్థానికులు






**కల్లూరు/జనవరి30(జర్నలిస్ట్ వార్త):** అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా పేరువంచ పాఠశాల తయారయ్యింది. పాఠశాల పనులు అసంపూర్తి కావడంతో దరువాజా, డోర్లు, కనీసం ఫ్లోరింగ్ కూడా లేకుండా మధ్య లోనే మమ అనిపించినా వైనం చోటు చేసుకోంది. పనులు పూర్తి అయినట్టు బిల్లు చేసారా? లేక మధ్యలోనే ఆగిపోయిందా? అనే విషయం ప్రశ్నార్థకంగా మారింది. పాఠశాల స్థితిగతుల పట్ల ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లితండ్రులు అయోమయంలో పడ్డారు. చుట్టూ పక్కల పొలాల్లోకి నీరు పెట్టడం వల్ల ఆ నీరు వూటగా మారి క్రీడా ప్రాంగణం మొత్తం బురద మయంగా తయారైంది. విద్యార్థులు వాష్ రూమ్ వెళ్లే పరిస్థితి లేకుండా పోయింది. మొత్తం నీటి మయంమై విద్యార్థులు తీవ్ర ఇబ్బంది పడుతున్నట్లు ప్రధానోపాధ్యాయులు చెప్పారు. ఈ స్కూల్ పూర్వ విద్యార్థులలో విద్య అభ్యసించిన వారిలో ఇప్పటి మంత్రి ఒకప్పటి ఎంపీ, ఒక ఎమ్మెల్సీ, ఎందరో గ్రామ, మండల స్థాయి రాజకీయ నాయకులు ఉన్నారు. ఇలా ఎంతో మందిని తీర్చిదిద్దిన స్కూల్ పేరుపొందింది. మరి కొంతమంది విద్యార్థులు ఉపాధ్యాయులు, ఇంజనీర్లు, డాక్టర్లుగా వివిధ రకాల ప్రభుత్వ ఉద్యోగాలు ఉన్నత విద్యార్థినీ విద్యార్థులుగా తీర్చిదిద్దిన విద్యాలయంగా భావిస్తారు. 1970 నుండి 2000 సంవత్సరం వరకు విద్యార్థుల సంఖ్య అత్యధికంగా ఉండేది. పాఠశాలలో పేరువంచ హై స్కూల్ ఒకప్పుడు ఈ స్కూలుకి ముత్తగూడెం, అక్కపాలెం, రాఘునాదబంజార, కల్లూరు యన్.యస్. పి, కోర్లగూడెం, నారాయణపురం, గోకవరం, ముగ్గువేంకటాపురం గ్రామం పంచాయితీల నుండి అధిక సంఖ్యలో విద్యార్థినీ విద్యార్థులు సుమారుగా 480 మంది విద్యార్థినీ విద్యార్థులు చదువును అభ్యశించే వారు. ఇప్పుడు విద్యాలయానికి కనీస వసతులు, ఆదరణకు, గుర్తింపుకు నోచుకోని దీనస్థితిలో ఉన్న విద్యాలయంగా మారింది. స్కూల్ ఆవరణ విస్తీర్ణంలో మండలంలోనే పెద్ద స్కూల్, చుట్టూ వ్యవసాయం పొలాల వారు ఆక్రమంగా స్కూల్ ఆవరణలోకి చేరుతున్నారని, పలుమార్లు అధికారులుకు విన్నవించుకోగా సర్వే నిర్వహించి హద్దురాళ్లు వేశారు. ఎన్నికల సమయంలో అప్పటి కలెక్టర్ ఇచ్చిన హామీ ప్రకారం స్కూల్ ఆవరణం చుట్టూ ఫినిషింగ్ వేయిస్తామని మాట ఇచ్చారు. ఆ మాట మాటగానే మిగిలిపోయిందని గుర్తు చేశారు. పేరువంచ హై స్కూల్ ని సంబందించిన విద్యాశాఖ మండల అధికారులు, రెవిన్యూ అధికారులు, జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లి స్కూల్ ని చక్కదిద్దాలని స్కూల్ ఉపాధ్యాయులు, స్థానికులు, పూర్వ విద్యార్థులు కోరుతున్నారు.

## పద్మశ్రీ మంద కృష్ణమాదిగను సన్మానించిన నారపోగు వెంకట్



తల్లాడ/జనవరి30(జర్నలిస్ట్ వార్త): పద్మశ్రీ అవార్డు గ్రహీత మంద కృష్ణ మాదిగను గురువారం కాంగ్రెస్ పార్టీ యువనేత సర్పంచుల ఫోరం మాజీ ఉపాధ్యక్షులు నారపోగు వెంకట్ శాలువాతో సన్మానించారు. వేల గొంతులు.. లక్ష దప్పుల బహిరంగ సభకు తమ సంపూర్ణ మద్దతు ఉంటుందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అనుకూలంగా ఉందని, వర్గీకరణ కోసం ఈ విషయాన్ని రాష్ట్ర మంత్రుల ద్వారా ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. మందకృష్ణ మాదిగకు పద్మశ్రీ అవార్డు రావడంతో ఆయనకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. వారి వెంట ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఇశ్నేపల్లి అశోక్ మాదిగ, జిల్లా నాయకులు దారెల్లి వెంకటేశ్వర్ రావు మాదిగ తదితరులు ఉన్నారు.

### హైదరాబాద్ దద్దరిల్లేలా సభ..

ఫిబ్రవరి 7న తలపెట్టిన వేల గొంతులు లక్ష దప్పుల బహిరంగ సభ హైదరాబాద్ దద్దరిల్లేలా ఉండాలని మందకృష్ణ మాదిగ నాయకులకు సూచించారు. ప్రపంచం మొత్తం హైదరాబాద్ సభ వైపు చూసేలా జన సమీకరణ చేయాలన్నారు. వెనకబడిన వర్గాల కోసం వర్గీకరణ ఆవశ్యకతను తెలియజేసేలా సిద్ధం చేయాలన్నారు. సోదరుడు నారపోగు వెంకట్ సభకు మద్దతు ప్రకటించడం పట్ల అభినందించారు.



## కనిగిరి కొండలను సందర్శించిన డిఎఫ్ వో మంజుల,రెంజర్ ఉమా






తల్లాడ/జనవరి30( జర్నలిస్ట్ వార్త): తల్లాడ మండలంలోని కనిగిరి గుట్టలపై ఉన్న కొండలను జిల్లా అటవీ శాఖ అధికారి మంజుల, తల్లాడ రేంజర్ ఉమా గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా గుట్టలను వారు క్షుణ్ణంగా పరిశీలించి ప్రభుత్వం ఆదేశాల మేరకు పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దాలనే ప్రతిపాదనలు రావడంతో వారు ఆ ప్రాంతాన్ని పరిశీలించారు. టూరిజంలో భాగంగా సందర్శకులు పెరిగేలా ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేయనున్నట్లు వారు తెలిపారు. ఆహ్లాదకరమైన వాతావరణంలో పర్యటకులు ఉండేందుకు ప్రభుత్వం నుండి తగు ఏర్పాట్లు చేస్తారని వారు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో వారి వెంట డిఆర్ఓలు, అటవీ శాఖ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## పాఠశాల విద్యలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం

### పూర్తిస్థాయిలో ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ వినియోగం
### బెంగళూరు ఎక్ స్టెప్ -ఫౌండేషన్‌ను సందర్శించిన అధికార బృందం



హైదరాబాద్,జనవరి30(జర్నలిస్ట్ వార్త): ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ ను పూర్తి స్థాయిలో ఉపయోగించడం ద్వారా రాష్ట్రంలో పాఠశాల విద్యలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టనున్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మార్గదర్శకంలో పాఠశాల విద్యను మరింత నాణ్యతా ప్రమాణాలతో అందించడానికి గాను ఆర్టిఫిషల్ ఇంటిలిజెన్స్, డిజిటల్ ఇనీషియేటివ్స్ లను పాఠశాల విద్యశాఖ పూర్తి స్థాయిలో ఉపయోగించుకోవాలని నిర్ణయించింది. విద్యార్థులలో మరింత మెరుగైన అభ్యాస పద్ధతులను, సాంకేతిక ప్రమాణాలను పెంపొందించడం లాంటి వినూత్న కార్యక్రమాలను ప్రవేశ పెట్టనున్నారు. దీనిలో భాగంగా, బెంగుళూరు కేంద్రంగా పనిచేస్తున్న ఎక్ స్టెప్ -ఫౌండేషన్ ను రాష్ట్ర విద్యా శాఖ కార్యదర్శి డా. యోగితా రాణా నేతృత్వంలో ఉన్నతస్థాయి ప్రతినిధి బృందం గురువారం సందర్శించింది. ఈ ప్రతినిధి బృందంలో రాష్ట్ర ఇంటర్మీడియేట్ ఎడ్యుకేషన్ కమిషనర్ కృష్ణ ఆదిత్య, పాఠశాల విద్యా శాఖ డైరెక్టర్ ఈవీ నర్సింహా రెడ్డి, అసిస్టెంట్ కలెక్టర్లు ఉమా హారతి, గరిమ తదితరులున్నారు. విద్యా రంగంలో డిజిటల్ పద్దతులను ప్రవేశపెట్టడం ద్వారా విద్యార్థులలో విద్యా పరమైన నాణ్యతా ప్రమాణాలను పెంపొందించడంలో ఎక్ స్టెప్- ఫౌండేషన్ అగ్రగామిగా ఉంది. ఎక్ స్టెప్- ఫౌండేషన్ విజనరీ టెక్నోక్రాట్, ఫిలాంత్రపిస్ట్, ఇన్ఫోసిస్ కో-ఫౌండర్ అయినా నందన్ నీలేకని ఈ ఎక్ స్టెప్-ఫౌండేషన్ కు కో-ఫౌండర్ గానూ ఉన్నారు. విద్యా, వైద్యం, వ్యవసాయ రంగాల్లో డిజిటల్ పద్దతులను ప్రవేశపెట్టి మరింత మెరుగైన సేవలను అందించడానికి ఈ ఎక్ స్టెప్- ఫౌండేషన్ ప్రారంభించారు. ఈ ఫౌండేషన్ ఇప్పటికే గుజరాత్, కర్ణాటక, ఒడిస్సా, పంజాబ్, తమిళనాడు రాష్ట్రాలలో ఆయా రాష్ట్ర ప్రభుత్వాలతో కలసి పనిచేస్తోంది. గురువారం నాడు, బెంగుళూర్ లో ఎక్ స్టెప్- ఫౌండేషన్ ప్రతినిధులతో కలసి తెలంగాణా విద్యా శాఖ ప్రతినిధి బృందం విద్యారంగంలో చేపట్టాల్సిన పలు ఇన్నియేటివ్ లపై చర్చించింది. ఫౌండషనల్ లిటరసీ, న్యూమెరసీ ప్రాథమిక విద్యా స్థాయిలో ఆర్టిఫిషల్ ఇంటిలిజెన్స్ ఆధారిత డిజిటల్ పద్ధతుల ద్వారా ప్రాథమిక స్థాయిలో రాయడం, చదవడం, సంఖ్యా పరమైన విజ్ఞానాన్ని పెంపొందించుకోవడం. ఉపాధ్యాయులలో వృత్తిపరమైన ప్రమాణాలను పెంపొందించడం , పాఠశాల గదుల్లో సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థవంతంగా ఉపయోగించడానికి ఉపాధ్యాయులకు డిజిటల్ పద్దతులపై పూర్తి స్థాయిలో శిక్షణ అందించడం వంటి విషాయల్లో వీటిని ఉపయోగిస్తారు. ఎక్ స్టెప్ -ఫౌండేషన్ ను సందర్శించిన, రాష్ట్ర విద్యా శాఖ ప్రతినిధి బృందం 2024 లో కేరళను సందర్శించి అక్కడి విద్యా రంగంలో చేపట్టిన ఆధునిక పద్దతులను పరిశీలించింది. కేరళ ప్రభుత్వం కూడా తన రాష్ట్ర విద్యాశాఖలో ఏ.ఐ టూల్స్ లను పూర్తిస్థాయిలో వినియోగించుకొని మెరుగైన విద్యా ప్రమాణాలను సాధించిందని ఈ బృందం పరిశీలనలో గుర్తించింది. ఈ బెస్ట్ ప్రాక్టీసులను కూడా తెలంగాణా విద్యా శాఖలో ప్రవేశపెట్టాలని నిర్ణయించారు. ఎక్ స్టెప్ - ఫౌండేషన్ భాగస్వామ్యంతో ఈ ఏ.ఐ ఆధారిత విద్యను ప్రవేశ పెట్టడానికి తెలంగాణ సమగ్ర ప్రణాలికను రూపొందిస్తోంది. డిజిటల్ ఇనిషియేటివ్స్, ప్రాథమిక స్థాయిలో అభ్యసన నైపుణ్యాల పెంపు, విద్యార్థులు, ఉపాధ్యాయులకు స్నేహపూర్వక అభ్యసన పద్ధతుల్లో సహాయం అందించడం రంగాల్లో ఈ ప్రణాళిక ను రూపొందిస్తున్నారు.

## క్రీడల్లో బహుమతులు సాధించిన మహాత్మ జ్యోతిబాపూలే విద్యార్థులు




ఐనవోలు/జనవరి 30(జర్నలిస్ట్ వార్త): ఐనవోలు మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో నెహ్రూ యువ కేంద్రం వరంగల్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన మండల స్థాయి, క్రీడా పోటీలలో మహాత్మ జ్యోతిబాపూలే పాఠశాల ఐనవోలు క్రీడాకారులు వాలీబాల్, షటిల్, రన్నింగ్, పోటీలలో బహుమతులు సాధించారు. ఈ పోటీలకు ముఖ్యఅతిథిగా ఐనవోలు మండల ఎస్సై శ్రీనివాస్, ఎం.ఈ.ఓ. ఆనందం హాజరైనారు. ఎస్సై శ్రీనివాస్ మాట్లాడుతూ క్రీడలు ఆరోగ్యానికి ఎంతో ఉపయోగకరమని అన్నారు. మానసిక ఉల్లాసన్ని పెంచుతాయని, ప్రతి ఒక్కరు ప్రతి రోజు తప్పనిసరిగా క్రీడల్లో పాల్గొనాలని చెప్పారు. యువత మత్తు పదార్థాలకు బానిస కాకూడదని, వాహనాలపై వెళ్లేటప్పుడు కచ్చితంగా ట్రాఫిక్ రూల్స్ పాటించాలని సూచించారు. అనంతరం క్రీడాకారులకు బహుమతులతో పాటు క్రీడా పరికరాలను ఎస్సై శ్రీనివాస్, యువజన సంఘం జాతీయ అవార్డు గ్రహీత జక్కి శ్రీకాంత్ అందించారు. ఈ కార్యక్రమంలో జడ్పీహెచ్ఎస్ ఐనవోలు ప్రధానోపాధ్యాయులు, పిడి కైలాష్ తదితరులు పాల్గొన్నారు. బహుమతులు సాధించిన క్రీడాకారులను తయారు చేసిన పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు సందీప్ ని పాఠశాల ప్రిన్సిపల్ తిరునగరి శ్రీలత ఉపాధ్యాయ బృందం అభినందించారు.

# అహింసా మార్గంలోనే ప్రతి ఒక్కరు ముందుకు సాగాలి

**- కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రవీందర్ రెడ్డి**



రాయపర్తి/జనవరి 30(జర్నలిస్ట్ వార్త):జాతి పిత మహాత్మా గాంధీ చూపించిన అహింసా మార్గంలోనే ప్రతి ఒక్కరు ముందుకు సాగాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఈదులకంటి రవీందర్ రెడ్డి అన్నారు.గురువారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మహాత్మా గాంధీ చిత్రపటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ అహింస సత్య గ్రహం అనే ఆయుధాలతో భారత స్వాతంత్ర సంగ్రమాన్ని ముందుకు నడిపించిన మహనీయుడు మహాత్మా గాంధీ అని అన్నారు.గాంధీజీ కలలుగన్న స్వరాజ్య స్థాపనకు సీఎం రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని అన్నారు.భారత స్వాతంత్ర సంగ్రామంలో అహింస మార్గాన్ని ఎంచుకొని దేశం కోసం గాంధీజీ చేసిన సేవలు చిరస్మరణీయమని తెలిపారు,దేశం కోసం జీవితాన్ని త్యాగం చేసిన గాంధీజీ జీవితం ఒక పటనీయ గ్రంథమని,మహనీయుని ఆశయాలు కొనసాగిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సరికొండ కృష్ణారెడ్డి,పాలకుర్తి సోమనాధ ఆలయ చైర్మన్ టీఎం కృష్ణమాచార్యులు,ఆలయ డైరెక్టర్ పెండ్లి మహేందర్ రెడ్డి,మండల యూత్ అధ్యక్షులు బొమ్మెర కళ్యాణ్ గౌడ్,మండల మైనారిటీ సేల్ అధ్యక్షులు ఎండీ అఫ్రోజ్,మండల ఎస్సీ సెల్ చిర్ర మల్లయ్య, మండల నాయకులు ఎసిరెడ్డి శ్రీనివాసరెడ్డి, ఉల్లెంగుల యాదగిరి, ఉల్లె%శీ%గుల నర్సయ్య,ఐరెడ్డి ఎల్లా రెడ్డి,ఎండీ రఫీ,కాంచనపల్లి వనజా రాణి,ఎండీ. ఉస్మాన్,మద్దెల వెంకన్న, ఎస్.కె రఫి, నర్సింహమ్మూర్తి, సయ్యద్ మైనుద్దీన్,జక్కుల సారంగం,ముద్రబోయిన వెంకన్న,మచ్చ సంతోష్,వెంకన్న,పీరని ప్రవీణ్,గిరగాని వేణు, కందుకూరి కృష్ణ,ఐత కమలాకర్, చేగొండ సాయి కుమార్, చెడుపాక రాజు తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు మాజీ మంత్రి పరామర్శ



రాయపర్తి/ జనవరి 30(జర్నలిస్ట్ వార్త):మండలంలోని కేశపురం గ్రామానికి బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు గాజుల వెంకన్న, దుశారీ నర్సయ్య, చిలుముల నర్సయ్య, ఊకల్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు బండపల్లి వెంకటయ్య లు ఇటీవల ఆనారోగ్యాలతో మరణించగా గురువారం మృతుల కుటుంబాలకు కుటుంబ సభ్యులను మాజీ మంత్రి,పాలకుర్తి బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ఎర్రబెల్లి దయాకర్ రావు పరామర్శించారు. ఈ సందర్భంగా మృతుల కుటుంబాలకు అండగా ఉంటానని అన్నారు.ఈ కార్యక్రమం లో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మునావత్ నర్సింహ నాయక్,జిల్లా నాయకులు బిల్లా సుధీర్ రెడ్డి,రాయపర్తి పాక్స్ చైర్మన్ కుందూరు రామచంద్రారెడ్డి,ఎలామంచి శ్రీనివాస్ రెడ్డి,కర్ర రవీందర్ రెడ్డి,చిలుముల యాకయ్య,యాదగిరి రెడ్డి,బొడ్డు రంగయ్య, సంకినేని ఎల్లస్వామి,తదితరులు పాల్గొన్నారు.

## మహాత్మా గాంధీ చిత్రపటానికి వినతి పత్రం అందించిన బిఆర్ఎస్ నాయకులు




రాయపర్తి/జనవరి 30(జర్నలిస్ట్ వార్త): మండల కేంద్రంలోని బిఆర్ఎస్ మండల పార్టీ కార్యాలయం లో భారత దేశ జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా గురువారం ఆయన చిత్రపటానికి బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మునావత్ నర్సింహ నాయక్ నాయకులు పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం కాంగ్రెస్ ప్రభుత్వం 420 హామీలు ఇచ్చి నెరవేర్చక 420 రోజులు అవుతున్న సందర్భంగా మహాత్మా గాంధీ చిత్రపటానికి వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ నాయకులు బిల్లా సుధీర్ రెడ్డి,మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్,మండల పార్టీ అధికార ప్రతినిధి తాళ్లపెల్లి సంతోష్ గౌడ్, మండల పార్టీ బిసి సెల్ అధ్యక్షుడు చెవ్వ కాశి నాథం మండల పార్టీ నాయకులు ఎలామంచ శ్రీనివాస్ రెడ్డి, కుందూరు యాదగిరి రెడ్డి, గజవెల్లి ప్రసాద్, సంకినేని ఎల్లస్వామి, ఎండీ యూసఫ్, ఉపేందర్, నేతవత్ శ్రీధర్, శ్రీనివాస్, కృష్ణ కాంత్ తదితరులు పాల్గొన్నారు.

## గాంధీ విగ్రహానికి వినతి పత్రం అందించిన బి ఆర్ఎస్ నాయకులు



కల్లూరు/జనవరి30(జర్నలిస్ట్ వార్త): కాంగ్రెస్ ప్రభుత్వం పాలన నేటికీ 420 రోజులు పూర్తి అయి ఆ పార్టీ ప్రకటించిన. 420 గ్యారంటీలు పూర్తిగా విఫలమవడాన్ని నిరసిస్తూ జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహానికి గురువారం పూలమాలలు వేసి వినతిపత్రం సమర్పించారు. కార్యక్రమంలో బి ఆర్ ఎస్ మండల పార్టీ అధ్యక్షులు పాలెపు రామారావు, మాజీ జెడ్పీటీసీ కట్టా అజయ్ కుమార్, ఎంపీపీ.బీరవల్లి రఘు , మాజీ రై.స.స మండల కన్వీనర్ డా ,, లక్కినేని రఘు,కాటంనేని వెంకటేశ్వరరావు,మాజీ సొసైటీ చైర్మన్ పెద్దబోయిన మల్లేశ్వరరావు, నాయకులు కొరకొప్పు ప్రసాద్, రాయి. సూర్యనారాయణ,కట్టా అర్లప్ప, షరాబు. వెంకటేశ్వరరావు,బారిస్టర్, పెద్దబోయిన. నారాయణ రావు, చారుగుండ్ల. సందీప్, పిచ్చిరెడ్డి, రామవరపు. ప్రసాద్,బానోత్. కృష్ణ, పూసులూరి. శ్రీను, సయ్యద్ రవుఫ్, బుర్రి. నర్సింహా రావు,దార్ల. నర్సింహా రావు, పాలడుగు. శంకర్ రావు, లక్ష్మణ్, సిరసాని రాజు,తదితరులు పాల్గోన్నారు.

# మల్లన్న దేవాలయ ఆదాయమెంత?

## జాతరకు పెట్టే ఖర్చు ఎంత?

**- ప్రజలకు ఎలాగో తెలియదు? - ఉన్నత అధికారులకైనా తెలుసా?**





**ఐనవోలు/జనవరి 30(జర్నలిస్ట్ వార్త):** ఐనవోలు మండలంలోని మల్లన్న దేవాలయం ఆదాయమెంతో తెలియని పరిస్థితి నెలకొంది. ఆదాయం అంటే కేవలం ప్రతీ 3 నెలలకు ఒకసారి హుండీ, వివిధ టికెట్ల ద్వారా వచ్చిన ఆదాయమని నిర్వాహకులు ప్రకటించే లెక్క మాత్రమే తెలుస్తోంది. ఎప్పుడు ప్రకటించిన మల్లన్న హుండీ, వివిధ టికెట్ల ద్వారా వచ్చిన ఆదాయమని చెప్పడం ప్రతీ సంవత్సరం ఆశ్చర్యానికి గురిచేస్తోంది. ఏ ప్రతిఫలాన్ని ఆశించి, ఎవరిని నమ్మించేందుకు చేసే ప్రయత్నం ఇది? అంటూ పలు విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. 3 నెలలకు ఒకసారి ప్రకటించే ఆదాయం మాత్రమే కాకుండా, వచ్చిన ఆదాయంలో పెట్టిన ఖర్చులు వివరిస్తూ మిగిలిన ఆదాయాన్ని ఎందుకు ప్రకటించలేకపోతున్నారు. కేవలం దేవాలయానికి వచ్చే ఆదాయాన్ని మాత్రమే ప్రకటించడం దేవదాయ ధర్మదాయ శాఖ ఉన్నత అధికారులను ఆకర్షించేందుకు చేసే ప్రయత్నమా? లేక ప్రస్తుతం పని చేస్తున్న నిర్వాహకుల సమయంలో వచ్చిన ఆదాయం గతంలో ఎప్పుడూ కనిపించలేదన్న విధంగా వారికి గౌరవం దక్కాలని చేస్తున్న ప్రయత్నమా? ఏంటన్న విషయం ప్రశ్నార్థకమైంది. ఇలాంటి పరిస్థితులు ప్రజలకు ఎలాగో తెలియదు. ఒకవేళ తెలుసుకునేందుకు ఎవరైనా సాహసించే ప్రయత్నం చేసిన ఫలితము ఉండదు. ఎందుకంటే దేవాలయ నిర్వాహకులు అంత ఈజీగా ఎవ్వరికీ చెప్పే ప్రసక్తి ఉండదు. ఎవరికి తెలియకపోయినా పర్వాలేదు, సంబంధిత దేవాదాయ ధర్మదాయ శాఖ ఉన్నత అధికారులకైన తెలుసా? అన్న సందేహాలు ఆలయ సమీపంలో ప్రచారంలో ఉన్నాయి.

### దేవాలయ ఆవరణంలో టెండర్లు ఎన్ని?

దేవాలయ ఆవరణంలో దాదాపుగా సంక్రాంతి నుంచి మొదలుకొని ఉగాది వరకు 3 నెలల పాటు నిర్వహించే మల్లన్న స్వామి జాతరలో ఎన్ని రకాల టెండర్లు వేస్తారు? ఆదాయం సమకూర్చే టెండర్లు ఎన్ని? నిధులు ఖర్చు పెట్టే నిర్వహణ టెండర్లు ఎన్ని? భక్తుల సౌకర్యాల కోసం ఎన్ని రకాల కౌంటర్లు ఏర్పాటు చేశారు. దేవాలయ ఆవరణంలో ఎన్ని దుకాణాలు? ఏఏ దుకాణాలు ఏర్పాటు చేశారు. గజం చొప్పున ఖరీదు చేస్తే ప్రతీ దుకాణం ఎన్ని గజాలలో ఉంది. గజానికి ఎంత ఖరీదు చెల్లిస్తారు. ఎన్ని రోజులకు ఒప్పందాలున్నాయి. ఈ సారి లడ్డు ప్రసాదాలు దేవాలయం తరఫున తయారు చేస్తున్నట్లు ఈఓ అద్దంకి నాగేశ్వర్ రావు, అకౌంటెంట్ అద్దంకి కిరణ్ కుమార్ చెబుతున్నారు. ఏ ప్రసాదమైనా 25 రూపాయలకు విక్రయిస్తున్నట్లు తెలిపారు. ఈఓ తెలిపిన ప్రకారం మూడు రోజుల వ్యవధిలోనే దాదాపు 2 నుంచి 3 లక్షల మంది భక్తులు హాజరైనట్లు తెలిపారు. ఒక్కంటికీ 50 రూపాయల లెక్క చొప్పున ప్రసాదంపై లక్షల రూపాయల లెక్క చూపిస్తుంది. టిక్కెట్ల ద్వారా వచ్చిన ఆదాయం, కొబ్బరికాయలు, తలనీలాలు, ఒడిబియ్యం, వస్త్రాలు, కొబ్బరి ముక్కల టెండర్ల ద్వారా వచ్చిన ఆదాయం, దుకాణదారుల వద్ద వసూలు చేసిన ఆదాయాన్ని జమ చేసి చెప్పిన లెక్క ప్రకారం హుండీ ఆదాయం తక్కువే అవుతుందని పలువురు మాట్లాడుతున్నారు. దేవాలయ అభివృద్ధి, భక్తుల సౌకర్యార్థం కృషిచేసిన దాతల సహకారాన్ని సరిగ్గా ప్రచారం చేయకపోవడం వల్లే దాతల సహకారం క్రమక్రమంగా తగ్గిపోతుందని ప్రచారం జరుగుతుంది.

### ఉద్యోగులు ఎక్కడైనా రాజకీయం ప్రదర్శిస్తారా?

వర్ధన్నపేట నియోజకవర్గ పరిధిలో దాదాపు 40 సంవత్సరాలుగా వివిధ పదవులను అనుభవించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావుని కనీసం జాతరకు ఆహ్వానించకుండా, ఆహ్వాన పత్రికను అందజేయకుండా మల్లన్న దేవాలయ ఉద్యోగులు నిర్లక్ష్యం ప్రదర్శించిన సంగతి తెలిసిందే. ఇట్టి విషయమై స్వామివారిని దర్శించుకున్న అనంతరం దేవాలయ ఆవరణంలో మాజీ మంత్రి మాట్లాడుతూ కనీసం ఆహ్వాన పత్రిక అందించకుండా అవమానపరిచారని బహిర్గతంగా ఆయనే చెప్పారు. ఉద్యోగులు ఎక్కడైనా రాజకీయం ప్రదర్శిస్తారా? మాజీ మంత్రికి కనీసం ఆహ్వాన పత్రిక అందించకపోవడం ఏమిటని ఇప్పటివరకు స్థానికులు ఆశ్చర్యానికి గురవుతూనే ఉన్నారు.

# గాంధీ విగ్రహానికి వినతి పత్రం సమర్పించిన బిఆర్ఎస్ పార్టీ నేతలు

**వర్ధన్నపేట/జనవరి 30(జర్నలిస్ట్ వార్త):** రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు, మాజీ మంత్రి దయాకర్ రావు ఆదేశాల మేరకు వర్ధన్నపేట మండలం ఇల్లంద గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ నేతలు గాంధీ విగ్రహానికి గురువారం వినతి పత్రం సమర్పించారు. సాధారణ ఎన్నికల్లో భాగంగా కాంగ్రెస్ పార్టీ మోసపూరితమైన 420 హామీలను ఇస్తామని చెప్పి ఓట్లు దండుకొని ప్రభుత్వం గద్దెనెక్కింది. ఇప్పటివరకు 420 రోజులు అవుతున్నా ఏ ఒక్క పథకాన్ని పూర్తిస్థాయిలో అమలు చేయలేక, అతి తక్కువ సమయంలోనే కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమయ్యిందని అన్నారు. అదేవిధంగా 6 గ్యారంటీల పథకాన్ని ప్రజలకు అందిస్తామని చెప్పి ఏ ఒక్క హామీని పూర్తిస్థాయిలో అందజేయలేకపోయారని విమర్శించారు. రాష్ట్రవ్యాప్తంగా గ్రామ సభలు నిర్వహించి, అందరి లబ్ధిదారులకు లబ్ధి పత్రాలు అందిస్తామని చెప్పి ఇవాళ కేవలం మండలంలో ఒక గ్రామానికి మాత్రమే పరిమితం చేయడం జరిగిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చెప్పే మాటలకు, చేసే చేతలకు పొంతన లేకుండా పోయిందని అన్నారు. ఇప్పటికైనా ఇచ్చిన హామీలను పూర్తిస్థాయిలో అందరికి అందేలా చర్యలు చేపట్టాలాన్నారు. ఈ కార్యక్రమంలో



మండల పార్టీ అధ్యక్షులు తుళ్ళ కుమారస్వామి, మాజీ ఎంపీపీ అన్నమనేని అప్పారావు, మాజీ జెడ్పిటిసి మార్గం బిక్షపతి, సర్పంచుల ఫోరం అధ్యక్షులు సుంకరి సాంబయ్య, మాజీ ఎంపీటీసీ గోడిశాల శ్రీనివాస్, మున్సిపల్ వైస్ చైర్మన్ కోమండ్ల ఎలెందర్ రెడ్డి, ఉప్పరపల్లి సర్పంచ్ ఆరెల్లి స్రవంతి అంజన్ రావు, దేవస్థానం మాజీ చైర్మన్లు సిల్వెర్ కుమారస్వామి యాదవ్, ఏరుగొండ వేణుగోపాలరావు, మార్కెట్ గడ్డల బాలరాజు, గ్రామ పార్టీ అధ్యక్షులు అంబటి ఏళ్లస్వామి, సీనియర్ నాయకులు బొచ్చు యాదగిరి, చీపురు బిక్షపతి, సుంకరి స్వామి, పిట్టల రాజు, సట్ల సమ్మయ్య, మాజీ ఎంపీటీసీ గోడిశాల శ్రీనివాసులు, సోడెం నాగయ్య, యూత్ నాయకులు బొడ్డుపెల్లి శ్రీకాంత్, అమరవాది రాజు, పల్లె సతీష్, మునుకుంట్ల రాజేష్, సుంకరి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# మహాత్ముడి సేవలు మరువలేనివి

**- కాంగ్రెస్ నాయకులు పిన్నింటి అనిల్ రావు**



పర్వతగిరి/జనవరి 30(జర్నలిస్ట్ వార్త): మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో గురువారం జాతిపిత మహాత్మా గాంధీ 77వ, వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు పిన్నింటి అనిల్ రావు నివాళులు అర్పించారు. వారి వెంట యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కందికట్ల అనిల్ ఉన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అహింసనే తన ఆయుధంగా మార్చుకొని తెల్లదొరలను తరిమికొట్టిన మహెూన్నతులు మహాత్మా గాంధీ అని పేర్కొన్నారు. ఉప్పు సత్యాగ్రహంతో ప్రజలలో చైతన్యం తీసుకువచ్చిన ఘనత వారిదే అన్నారు. మహాత్ముడి ఆశయ సాధనాల కోసం ప్రతి ఒక్క భారతీయ పౌరుడు పాటుపడాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఐనవోలు దేవస్థానం డైరెక్టర్లు దారం పూర్ణచందర్, బందెల వెంకన్న, యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కందికట్ల అనిల్, గోపనపల్లి దేవస్థానం డైరెక్టర్ బోట్ల వీరస్వామి, సీనియర్ నాయకులు పిన్నింటి సునీల్ రావు, మార్కండేయ, సురేందర్ రావు, మాజీ ఉప సర్పంచ్ రంగు జనార్ధన్, జంగ సాంబయ్య, పోకల శంకర్, బోట్ల వెంకన్న, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



- భయభ్రాంతులకు గురవుతున్న గ్రామీణ ప్రజలు
- మట్టి తరలించేందుకు పర్మిషన్ ఉన్నట్టా? లేనట్టా?
- మండల పరిధిలో ప్రచారం అవుతున్న అనుమానాలు
- పట్టింపు లేకుండా వ్యవహరిస్తున్న అధికారులు

# ప్రమాదకరంగా తిరుగుతున్న టిప్పర్ లారీలు

**పర్వతగిరి/జనవరి 30(జర్నలిస్ట్ వార్త):** పర్వతగిరి మండల పరిధిలో ట్రిప్పర్ లారీలతో మట్టిని తరలిస్తున్నారు. వివరాల్లోకి వెళితే మండల పరిధిలోని దౌలత్ నగర్ శివారు, పర్వతగిరి మండల కేంద్రంతో పాటు చుట్టు పక్క గ్రామాలకు ఎటువంటి మట్టి రవాణా చేస్తున్నారు. టిప్పర్ లారీలతో మట్టిని తరలించే క్రమంలో రాకపోకల మధ్య వివిధ రకాల సమస్యలు తలెత్తుతున్నాయి. గ్రామాల్లోని రహదారులు అధిక లోడుతో వాహనాలు రవాణా చేయడం కారణంగా గుంతల మయంగా మారి రహదారులు ధ్వంసం అవుతున్నాయి. అతి వేగంగా వాహనాలు ప్రయాణిస్తున్న క్రమంలో ఏదైనా ప్రమాదాలు సంభవించే అవకాశం ఉంటుందని ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారు. మట్టి తరలిస్తున్నారు సరే.. తరలించేందుకు ముందస్తుగా అధికారిక అనుమతులు ఏమైనా ఉన్నాయా? లేదా అన్న సందేహాలు తలెత్తుతున్నాయి. అధికారికంగా మట్టిని తరలిస్తున్నారు? లేదా? అనధికారికంగ తరలిస్తున్నారా ఎవరు గుర్తించలేని పరిస్థితిలో స్థానికులున్నారు. సంబంధిత అధికారులు పట్టింపులేని విధంగా వ్యవహరించడం పట్ల తిలా పాపం తలా పిడికెడు అన్న చందంగా అక్రమార్కులు అధికారులు ఒకటయ్యారని అందువల్లే ఇలాంటి పరిస్థితులు గ్రామీణ ప్రాంతాల్లోకి చొరబడుతున్నాయని ప్రచారం జరుగుతుంది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు గ్రామీణ ప్రాంతాల్లో జరుగుతున్న పరిస్థితులపై దృష్టి సారించి, ప్రమాదకరంగా వ్యవహరిస్తున్న లారీలను అదుపులోకి తీసుకుని, అనుమతులు ఉన్నాయా? అన్న విషయమై విచారణ జరిపి విచ్చలవిడిగా తిరుగుతున్న వాహనాలపై చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

# పుస్తకం విడుదల చేసిన కాకతీయ యూనివర్సిటీ వీసీ



హనుమకొండ/జనవరి 30(జర్నలిస్ట్ వార్త): కాకతీయ యూనివర్సిటీ వైస్ చాన్సలర్ ఆధ్వర్యంలో గురువారం ప్రొఫెసర్ ప్రేమానందం రాసిన పుస్తకాన్ని విడుదల చేశారు. కాకతీయ యూనివర్సిటీ హెచ్ఓడి, పొలిటికల్ సైన్స్ ప్రొఫెసర్ డాక్టర్ సంకినేని వెంకట్ తెలిపిన వివరాల ప్రకారం విశాఖపట్నం ఆంధ్ర యూనివర్సిటీ హెచ్ఓడి రాజనీతి శాస్త్రం ప్రొఫెసర్ ప్రేమానందం ఆర్టికల్స్ ఇన్ కాన్స్టిట్యూషన్ ఆఫ్ ఇండియా అనే పుస్తకాన్ని రచించినట్లు తెలిపారు. ఆయన రాసిన పుస్తకాన్ని కాకతీయ యూనివర్సిటీలో ప్రారంభించడం అనేది సంతోషకరమైన సందర్భమని అన్నారు.

# మృతుని కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే కేఆర్



వర్ధన్నపేట/జనవరి 30(జర్నలిస్ట్ వార్త): వర్ధన్నపేట మండలం కొత్తపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తాళ్లపల్లి యాదగిరి తండ్రి తాళ్లపల్లి కొమురయ్య అనారోగ్యంతో మృతి చెందారు. గురువారం సమాచారం తెలుసుకున్న వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు సంఘటన స్థలానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా మృతుని భౌతిక దేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించి, ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. వారి వెంట వర్ధన్నపేట మండల ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ జిల్లా, మండల, గ్రామ పార్టీ నాయకులు, యూత్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఇచ్చిన మాట ప్రకారం పథకాలు పంపిణీ చేయాలి

- కాంగ్రెస్ పాలన ప్రజలు గమనిస్తున్నారు
- రానున్న రోజుల్లో బీఆర్ఎస్ పార్టీదే ఘనవిజయం
- గాంధీ విగ్రహానికి వినతి పత్రం అందించిన గులాబి నేతలు



పర్వతగిరి, జనవరి 30(జర్నలిస్ట్ వార్త): పర్వతగిరి మండలంలో మహాత్మ గాంధీ వర్ధంతి సందర్భంగా గురువారం పూల మాల వేసి విగ్రహానికి బిఆర్ఎస్ జిల్లా నాయకులు చింతపట్ల సోమేశ్వర్ రావు మాజీ ఎంపీటీసీ మాడుగుల రాజు వినతి పత్రం సమర్పించారు. చింతపట్ల సోమేశ్వర్ రావు మాట్లాడుతూ సాధారణ ఎన్నికల్లో భాగంగా కాంగ్రెస్ పార్టీ మోసపూరితమైన హామీలను ప్రవేశపెట్టి గద్దెనెక్కిందని అన్నారు. ఇచ్చిన హామీలను పక్కనపెట్టి కాంగ్రెస్ పార్టీ కాలయాపన చేస్తుందన్నారు. మొట్టమొదటిగా ప్రవేశపెట్టిన 6 గ్యారెంటీ పథకాలు పూర్తి స్థాయిలో అమలు చేసి చిత్తశుద్ధి నిరూపించుకోవాలని అన్నారు. ఇటీవల గ్రామాలలో హడావిడి చేస్తూ, గ్రామ సభలు నిర్వహించారు. ఎంతమందికి ప్రభుత్వం అందించే పథకాలు పంపిణీ చేయగలరు? అన్న సందేహాలు గ్రామీణ ప్రాంతాలవారీగా తలెత్తుతున్నాయని వివరించారు. ప్రభుత్వం ఏర్పడిన అతి తక్కువ సమయంలోనే కాంగ్రెస్ పార్టీపై ప్రజలకు విసుగు ఏర్పడిందని అన్నారు. క్లారిటీ లేని పరిపాలన కొనసాగుతుంటే ప్రజలు ఆశ్చర్యపోతున్నారు. నూతన మార్పు కోసం ప్రయత్నిస్తే సమయం వృధా అవుతుందని బాధపడుతున్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ ఒక్క స్థానాన్ని వదిలిపెట్టకుండా గెలిచి తీరుతుందని ధీమా వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ రాష్ట్ర పార్టీ, మాజీ మంత్రి కేటీఆర్ ఆదేశానుసారం ప్రతి గ్రామంలో గాంధీ విగ్రహాలకు వినతి పత్రాలను అందజేసి, ప్రజల పక్షాన బీఆర్ఎస్ ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పర్వతగిరి మాజీ సర్పంచులు చింతపట్ల మాలతి సోమేశ్వర్ రావు, ఏర్పుల శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీ మాడుగుల రాజు, మండల వైస్ ప్రెసిడెంట్ చింతల శ్రీనివాస్ గౌడ్, మండల యూత్ అధ్యక్షులు బూర శ్యాము గౌడ్, మండల రైతు విభాగం అధ్యక్షులు వెంకటరాజు, సోమవారం గ్రామ పార్టీ అధ్యక్షులు లక్ష్మీనారాయణ జంగిలి యాకయ్య, మండల నాయకులు, మహిళ నాయకురాలు శశిరేఖ కుమార్ దేవా ఫర్టిలైజర్, నాగుల బాబు, సదానందం, ఎస్టీసెల్ ప్రధాన కార్యదర్శి బద్రు నాయక్, సోషల్ మీడియా కన్వీనర్ బొట్ల భాస్కర్, సికె తండా మాజీ ఉపసర్పంచ్ రవీందర్ నాయక్, చిన్నపెల్లి అజయ్ రాములు, దబ్బెట నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# మహాత్మా గాంధీ 77వ, వర్ధంతి

- నివాళులు అర్పించిన కాంగ్రెస్ నాయకురాలు



హనుమకొండ/ జనవరి 30(,జర్నలిస్ట్ వార్త: హనుమకొండ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో గురువారం జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి వేడుకలు నిర్వహించారు. 77వ, వర్ధంతి సందర్భంగా వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ, వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు, మాజీ మంత్రి వర్యులు ఎమ్మెల్సీ బస్వరాజ్ సారయ్య, వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం పబ్లిక్ గార్డెన్ ఆవరణలో ఉన్న మహాత్మాగాంధీ విగ్రహానికి ఎమ్మెల్సీ, అధ్యక్షురాలుతో కలిసి పూలమాల వేసి నివాళు లర్పించారు. ఈ కాంగ్రెస్ పార్టీ జిల్లా, మండల, డివిజన్ స్థాయి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో గాంధీ వర్ధంతి



కల్లూరు/జనవరి30/(జర్నలిస్ట్ వార్త):ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలోఘనంగా గాంధీ వర్ధంతి వేడుకలు నిర్వహించారు.గురువారం కల్లూరు వాసవి ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు పసుమర్తి చందర్రావు ఆధ్వర్యంలో గాంధీ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహాత్మా గాంధీ చూపిన మార్గంలో ప్రతి ఒక్కరు నడుచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు చలవాది నగేష్, టౌన్ అధ్యక్షులు అనుముల శ్రీనివాసరావు, ఆర్యవైశ్య కళ్యాణమండపం అధ్యక్షులు సంకా రాంబాబు, కోశాధికారి సముద్రాల పుల్లారావు, రాయల నాగేశ్వరరావు, మిట్టపల్లి రాఘవరావు, మిట్టపల్లి వెంకటేశ్వరరావు, దోసపాటి శ్రీనివాసరావు, సిద్దంశెట్టి మధుసూదన్ రావు తదితరులు పాల్గొన్నారు.

# వర్గీకరణకు మద్దతుగా సంఘీభావ ర్యాలీ

**సంపూర్ణ మద్దతు తెలిపిన అఖిల పక్ష పార్టీలు, కుల సంఘాల నాయకులు**

**- లక్ష డప్పులు.- వెయ్యి గొంతుల సభను జయప్రదం చేయండి**

**- ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు ఏపూరి వేంకటేశ్వరరావు**









**కల్లూరు టౌన్/జనవరి30(జర్నలిస్ట్ వార్త):** పద్మ శ్రీ మంద కృష్ణ మాదిగ ఫిబ్రవరి 7న హైదరాబాద్ లో తలపెట్టినా లక్ష డప్పులు – వేల గొంతులు సభ విజయవంతం చెయ్యాలని ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు ఏపూరి వేంకటేశ్వరరావు అన్నారు. కల్లూరు పట్టణం లో గురువారం ఎమ్మార్పీఎస్ బారీ సన్నాహక ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా అఖిలపక్ష పార్టీల నేతలు, వివిధ కులసంఘాల నాయకులు పాల్గొని సంపూర్ణ మద్దతు, సంఘీభావం ప్రకటించారు. అనంతరం ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు ఏపూరి వేంకటేశ్వరరావు మాట్లాడుతూ సుప్రీం కోర్టు ధర్మాసనం వర్గీకరణకు అనుకూలంగా తీర్పు ఇచ్చినా, గత ప్రభుత్వాలు సాక్షాత్తు మూడు సార్లు అసెంబ్లీల్లో ఏకగ్రీవ తీర్మానం చేసిన సాక్షాత్తు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీ సాక్షిగా తెలంగాణలో మొదట అమలు చేస్తామన్న వర్గీకరణకు అడ్డు పడుతున్న శక్తులేవ్వరో ముఖ్యమంత్రి మీడియా సాక్షిగా తెలియంచేయాలని డిమాండ్ చేశారు. మేము ఏ పార్టీలకు వ్యతిరేకం, అనుకూలం కాదని న్యాయమైన డిమాండ్ కొరకు 30 ఏళ్ళుగా శాంతియుత పోరాటం చేస్తున్నామని అన్నారు. వర్గీకరణ చేసి దళితుల్లో ఉన్న 58 కులాలకు సమన్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఫిబ్రవరి 7 న జరిగే చలో హైదరాబాద్ కు ప్రతి మాదిగ డప్పు తో హైదరాబాద్ చేరుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో అఖిల పక్ష పార్టీల నాయకులు బి అర్ ఎస్ నుంచి మాజీ జెడ్పీటీసీ కట్టా అజయ్ కుమార్ , సీనియర్ నాయకులు డాక్టర్ లక్కీనేని రఘు, టీడీపీ జాస్తి శ్రీనివాసరావు, బాణోత్ చిట్టిబాబు, న్యూ డెమోక్రసీ మాస్ లైన్ డివిజన్ నాయకులు అవుకు వెంకన్న, కమ్మ సంఘం మండల నాయకులు మద్దినేని రాధాకృష్ణ, మైనార్టీ సెల్ నాయకులు సయ్యద్ ఆలీ , యల్ హెచ్ పి యస్ నాయకులు దర్మ సోత్ దశరథ్ నాయక్, నంద నాయక్, గౌడ సంఘం దార్ల నరసింహారావు, మరియు వివిధ కులాసంఘాల నాయకులు , ఎమ్మార్పీఎస్, యం ఈ ఫ్ , యం యస్ యఫ్ పట్టణ , మండల నాయకులు , వివిధ గ్రామాల నాయకులు, శాంతి నగర్ యూత్, కాలనీ ప్రజలు , మహిళలు , డప్పు కళాకారులు, తదితరులు పాల్గొన్నారు.